సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి

చిలిపిచెడ్, అక్టోబర్ 29 : ఆపదలో ఉన్న పేదలకు సీఎం సహాయనిధి వరంలాంటిదని ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాయలంలో చిలిపిచెడ్ మండలం చండూర్,సోమక్కపేట గ్రామాలకు చెందిన పోచయ్య,సీహెచ్.నిర్మల అనారోగ్యంతో చికిత్స పొందుతున్నారు. వారికి మంజూరైన రూ. 27వేలు పోచయ్య చండూర్, రూ.42 వేలు సీహెచ్.నిర్మల సోమక్కపేట గ్రామాలకు చెందిన సీఎంఆర్ఎఫ్ చెక్కును ఎమ్మెల్యే అందజేశారు. బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

బాధితులకు పరామర్శ..

చల్మెడలో మహేశ్‌ను పరామర్శిస్తున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి

నిజాంపేట, అక్టోబర్ 29 : చల్మెడ తిరుమల ఆలయ కమిటీ మాజీ చైర్మన్ ఆకుల మహేశ్ తండ్రి భూమయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. ఆకుల మహేశ్‌ను, రోడ్డు ప్రమాదంలో గాయబడ్డ రాంపూర్‌కు చెందిన మండల కో-ఆప్షన్ మాజీ సభ్యుడు గౌస్‌ను మంగళవారం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి పరామర్శించారు. పరామర్శించిన వారిలో మాజీ సర్పంచ్‌లు గోపరి నర్సింహులు,అరుణ్‌కుమార్, సంగు స్వామి, మాజీ ఎంపీటీసీలు బాల్‌రెడ్డి, చింతల స్వామి, నాళం కిష్టాగౌడ్, కల్వకుంట, నిజాంపేట పీఏసీఎస్ చైర్మన్లు అందె కొండల్ రెడ్డి బాపురెడ్డి, రామాయంపేట ఏఎంసీ డైరెక్టర్ రవీందర్, నాయకులు నరేందర్, రాజు, మంగ్యానాయక్, మల్లేశం, మహిపాల్, తిరుమల్,ప్రతాప్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ముందస్తు దివాళి వేడుకలు

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మట్టి ప్రమిదలను వెలిగిస్తున్న ప్రిన్సిపాల్ డాక్టర్ దామోదర్

నర్సాపూర్, అక్టోబర్ 29 : నర్సాపూర్ మండల పరిధిలోని పెద్దచింతకుంట గ్రామ సమీపంలో గల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం జాతీయ సేవా పథకం, ఎకో క్లబ్, మహిళా సాధికారిత విభాగం ఆధ్వర్యంలో ముందస్తు దీపావళి వేడుకలు ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ పి.దామోదర్ మాట్లాడుతూ పర్యావరణానికి హాని కలిగించే టపాకాయలతో దీపావళి ఉత్సవాలను నిర్వహించడానికి బదులు అధిక సంఖ్యలో మట్టి ప్రమిదలతో దీపాలను వెలిగించి ఘనంగా దీపావళిని జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఎన్ఎస్ఎస్ అధికారి డాక్టర్ పి.సురేశ్ కుమార్, అధ్యాపకులు సమీరా, శ్రీనివాస్, డా.సౌజన్య, రుక్మిణి, అనిత, రమేశ్, అరీఫ్, విద్యార్థులు పాల్గొన్నారు.

సబ్సిడీ విద్యుత్ ఇవ్వడం లేదంటూ ఆవేదన


మాజీ మంత్రి హరీశ్‌రావును కలిసిన రజక సంఘం నాయకులు

రామాయంపేట, అక్టోబర్ 29 : కాంగ్రెస్ సర్కార్ రజకులకు, నాయీబ్రాహ్మణులకు విద్యుత్ సబ్సిడీ ఇవ్వడంలో తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నదని మెదక్ జిల్లా రజక సంఘం అధ్యక్షుడు సంగు స్వామి ఆరోపించారు. మంగళవారం మాజీ మంత్రి హరీశ్‌రావుకు మొరపెట్టుకున్నారు. హైదరాబాద్‌లోని క్యాంపు కార్యాలయంలో కలిసి తమ సమస్యలను విన్నవించారు. మెదక్ నియోజకవర్గ ఇన్‌చార్జి కంటారెడ్డి తిరుపతిరెడ్డి, అందె కొండల్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

మెదక్ సబ్ జైలులో న్యాయ సహాయ కేంద్రం ప్రారంభం

న్యాయ సహాయ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ప్రధాన న్యాయమూర్తి లక్ష్మీశారద

మెదక్ అర్బన్, అక్టోబర్ 29 : రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ఆదేశానుసారం మెదక్ సబ్‌జైల్ ఖైదీలకు న్యాయసేవలు అందుబాటులో తీసుకురావడం కోసం జైలు న్యాయ సహాయ కేంద్రాన్ని మంగళవారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి లక్ష్మీశారద ప్రారంభించారు. ఈ కేంద్రంలో లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పార లీగల్ వలంటీరులు ప్రతి మంగళవారం, గురువారం మధ్యాహ్నం 3 గంటల నుంచి 4 వరకు అందుబాటులో ఉంటారని తెలిపారు. ఈ అవకాశాన్ని ఖైదీలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ సెక్రటరీ జితేందర్, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్స్ రజి మున్సిస్సా బేగం, రామ్‌శర్మ, సిద్ధాగౌడ్, సిద్ధిరాములు, జైలు సిబ్బంది పాల్గొన్నారు.

వైద్యశిబిరం విజయవంతం

రామాయంపేట, అక్టోబర్ 29 : రామాయంపేట మండలం కాట్రియాల గ్రామంలోని పంచాయతీ కార్యాలయం వద్ద ఉచిత ఆరోగ్య వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. మంగళవారం గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ స్రవంతి, ప్రముఖ వ్యాపారి రాజేందర్ గుప్తా ఆరోగ్య శిబిరాన్ని ప్రారంభించి, పేదలకు వైద్యం నిర్వహించారు. ఈ వైద్య శిబిరానికి గ్రామానికి చెందిన సుమారు రెండు వందల మంది రోగులు చికిత్సలు నిర్వహించుకున్నట్లు వైద్యులు తెలిపారు. శిబిరాన్ని రామాయంపేటకు చెందిన సంజీవని దవాఖాన వైద్యులు నిర్వహించారు. వైద్యులు నాగరాజు, చంద్రం, మాజీ సర్పంచ్ శ్యాములు, బిల్లం శ్యామిరెడ్డి, చాకలి శ్యాములు, రమేశ్, మ హేందర్‌రెడ్డి ఉన్నారు.

పారిశుధ్య కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

జెండాను ఆవిష్కరిస్తున్న అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి

తూప్రాన్, అక్టోబర్ 29 : పారిశుధ్య కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమవుతున్నదని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి ఆరోపించారు. తూప్రాన్ మున్సిపల్ కార్యాలయం వద్ద పారిశుధ్య కార్మికులతో కలిసి మంగళవారం సీఐటీయూ జెండాను ఎగురవేశారు. కార్మికులకు వెంటనే నెలకు రూ. 26 వేల వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. సీఐటీ యూ జిల్లా అధ్యక్షుడు మల్లేశం పాల్గొన్నారు.

ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది..

మాట్లాడుతున్న డీఈవో రాధాకిషన్

పాపన్నపేట అక్టోబర్29: ఉపాధ్యాయులు చేసిన సేవలే గుర్తింపు నిస్తాయని డీఈవో రాధాకిషన్ అన్నారు. మండల పరిధిలోని కొత్తపల్లి , కోడపాక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేందర్‌గౌడ్, కొడపాక ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు రంగారెడ్డి ఉద్యోగ విరమణ సభకు డీఈవో హాజరై ఇరువురిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాపన్నపేట ,మెదక్ ఎంఈవోలు ప్రతాప్‌రెడ్డి, నీలకంఠం తదితరులు ఉన్నారు.

మృతిచెందిన వారి పేరుతో ఉపాధిహామీ పనులు

అల్లాదుర్గం, అక్టోబర్ 29 : మృతిచెందిన వారి పేరుతో ఉపాధిహామీ పనులు చేసినట్లు మాస్టర్ రికార్డు చేశారని తనిఖీ చేసిన సామాజిక బృందం వెల్లడించింది. 2021 లోనే మరణించిన ఓ వ్యక్తిపై 2023లో ఉపాధి హామీ పనులు చేసినట్లు మాస్టర్‌లో పొందుపర్చారని తనిఖీ బృందం మంగళవారం సమావేశంలో తెలిపారు. 3.74 లక్షల రికవరీ, 59 వేల జరిమానా విధించామని ఏపోపీడీ రంగాచారి తెలిపారు. బినామీ పేర్లతో అందినకాడికి ఉపాధి నిధులు స్వాహాచేశారన్నారు. డీపీవో శ్రీహరి,ఎంపీడీవో చంద్రశేఖర్, ఏపీవో సుధాకర్ తదితరులు ఉన్నారు.

డ్రగ్స్‌రహిత మెదక్‌గా మారుద్దాం

కలెక్టర్ రాహుల్‌రాజ్

యాంటీ డ్రగ్స్ సోల్జర్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ రాహుల్‌రాజ్

మెదక్ మున్సిపాలిటీ, అక్టోబర్ 29 : ప్రతి పౌరుడు బాధ్యతగా తీసుకొని మెదక్‌ను డ్రగ్స్ రహిత మెదక్‌గా మార్చాలని కలెక్టర్ రాహుల్ రాజ్ పిలుపునిచ్చారు. తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో, పోలీస్ శాఖల ఆధ్వర్యంలో డ్రగ్ అబ్యూస్ ఇన్ యూత్ అనే శిక్షణ కార్యక్రమాన్ని పాఠశాల విద్యాశాఖ విజయవంతంగా శిక్షణ పూర్తి చేసుకున్న నేపథ్యంలో మంగళవారం కలెక్టరేట్‌లో యాంటీ డ్రగ్స్ సోల్జర్ పోస్టర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డ్రగ్స్ వినియోగం మహమ్మారిగా మారిందని, దీని ద్వారా యువత వారి జీవితాలతో పాటు కుటుంబాలను సర్వనాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ డ్రగ్స్ సమస్యను ఆరికట్టాలంటే పోలీస్ వ్యవస్థ మాత్రమే కాకుండా వారితో పాటుగా వివిధ ప్రభుత్వ శాఖల ఉద్యోగులు, సమాజంలో ప్రతి పౌరుడు బాధ్యతగా తీసుకొని మాఫియాను ఆరికట్టాలన్నారు. డ్రగ్స్ సరఫరా చేసేవారు, తీసుకున్న వ్యక్తులు, మీ ప్రాంతాల్లో తారసపడితే వెంటనే టీజీఏఎన్‌బీ టోల్ ఫ్రీ నంబర్ 1908 తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి రాధాకిషన్, కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి సతీష్ కుమార్, రాకేష్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన అదనపు కలెక్టర్

కలెక్టర్‌ను కలిసిన అదనపు కలెక్టర్ నగేశ్

కలెక్టర్‌ను కలిసిన నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి

మెదక్ మున్సిపాలిటీ, అక్టోబర్ 29 : జిల్లా అదనపు కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన మెంచు నగేశ్ మంగళవారం జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్‌ను కలెక్టరేట్‌లోని ఆయన చాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

కలెక్టర్‌ను కలిసిన నర్సాపూర్ ఆర్డీవో

నర్సాపూర్ ఆర్డీవోగా బాధ్యతలు స్వీకరించిన మహిపాల్ రెడ్డి కలెక్టర్ రాహుల్‌రాజ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

అభినందనల వెల్లువ

అదనపు కలెక్టర్‌ను సన్మానిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మెదక్ మున్సిపాలిటీ, అక్టోబర్ 29 : జిల్లా అదనపు కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన నగేశ్‌ను మంగళవారం పలువురు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్, బీఆర్ఎస్ పట్టణ కన్వీనర్ మామిళ్ల ఆంజనేయులు, మున్సిపల్ కౌన్సిలర్ ఆకిరెడ్డి కృష్ణారెడ్డి, జయరాంరెడ్డి, కిరణ్ తదితరులు కలిసి పూలమొక్కను అందజేశారు.

దుర్గామాతను దర్శించుకున్న అదనపు కలెక్టర్

పాపన్నపేట అక్టోబర్ 29 : ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వనదుర్గమాతను నూతన అదనపు కలెక్టర్ నగేశ్ దర్శించుకున్నారు. మంగళవారం ఆయన ఏడుపాయల ఆలయ సిబ్బంది అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. సిబ్బంది సూర్య శ్రీనివాష్,ప్రతాప్‌రెడ్డి సత్కరించి అమ్మవారిని ప్రసాదాన్ని అందజేశారు.

బాధ్యతలు స్వీకరించిన ఆర్డీవో మహిపాల్

ఆర్డీవో మహిపాల్‌ను సన్మానిస్తున్న సిబ్బంది

నర్సాపూర్, అక్టోబర్ 29 : నర్సాపూర్ డివిజన్ ఆర్డీవోగా మహిపాల్ మంగళవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. నర్సాపూర్ ఆర్డీవోగా విధులు చేపట్టిన జగదీశ్వర్‌రెడ్డి రంగారెడ్డి జిల్లా కందుకూరుకు బదిలీ అయ్యారు. ఇయన స్థానంలో సికింద్రాబాద్ ఆర్డీవోగా పనిచేసిన మహిపాల్ నర్సాపూర్ ఆర్డీవోగా బదిలీపై వచ్చారు.

కాలనీని ఆదర్శంగా తీర్చిదిద్దుతా

మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్‌గౌడ్

స్వచ్ఛ సర్వేక్షణ్ పనులు చేస్తున్న కూలీలు

రామాయంపేట, అక్టోబర్ 29 : రామాయంపేట పట్టణ శివారులోని కేసీఆర్ కాలనీని ఆదర్శంగా తీర్చిదిద్దడమే తన ముందున్న లక్ష్యమని రామాయంపేట పురపాలిక చైర్మన్ పల్లె జితేందర్‌గౌడ్ అన్నారు. మంగళవారం పట్టణ శివారులో ఉన్న డబుల్ బెడ్ రూమ్‌లో నాలుగు రోజులుగా పురపాలిక ఆధ్వర్యంలో స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమాన్ని చేపట్టి కాలనీ వాసులతో పారిశుధ్య కార్మికులు అందరూ కలిసి శ్రమదాన కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ ఇప్పటికే మూడు సార్లు పామూలు వచ్చినట్లు కాలనీ వాసులు తెలపడంతో వారి విజ్ఞప్తి మేరకే పారిశుధ్య కార్మికులతో చెట్లపొదలను కాలనీ చుట్టూ ఉన్న కంపచెట్లను తొలిగించామన్నారు. కార్యక్రమంలో కమిషనర్ మామిడి దేవేందర్, మేనేజర్ శ్రీనివాస్, సిబ్బంది శానిటర్ ఇన్‌స్పెక్టర్ పోచమ్మల శంకర్, రమేశ్, ప్రవీణ్, సిద్ధవ్వ, అనిత, భూదయ్య, గోపి, రమేశ్, సాయవ్వ, పద్మ, మణెమ్మ, రాజవ్వ, నర్సవ్వ, విజయలక్ష్మి, లక్ష్మి, బుజ్జి, సిద్ధరాములు ఉన్నారు.

బైక్,కారు ఢీ.. ఒకరి మృతి

నిజాంపేట,అక్టోబర్ 29 : ఎదురెదురుగా వస్తున్న బైక్, కారు ఢీ కొన్న సంఘటన నందిగామ గ్రామ శివారులో మంగళవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. జెడ్‌చెరువు తండాకు చెందిన రమావత్ శత్రు, శిరీష దంపతులకు ఇద్దరు కూతుర్లు, కుమారుడు అర్జున్ (13). కామారెడ్డి జిల్లా గాంధారిలో గల గిరిజన వసతి గృహంలో అర్జున్ చదువుకుంటున్నాడు. దీపావళి సెలువులు రావడంతో తండ్రి శత్రు, అర్జున్ వసతి గృహం నుంచి ఇంటికి బైక్‌పై వస్తున్న క్రమంలో నందిగామ గ్రామ శివారులో రాగానే కారు ఢీకొన్నది. అర్జున్ అక్కడికక్కడే మృతి చెందాడు.శత్రు గాయాలతో బయట పడగా, చికిత్స నిమిత్తం రామాయంపేట ప్రభుత్వ దవాఖానకు తరలించారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు, విద్యార్థులు

మెదక్ మున్సిపాలిటీ, అక్టోబర్ 29 : విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కొరుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు సంతోష్ మాట్లాడుతూ బకాయిలు విడుదల చేయకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం రీయింబర్స్‌మెంట్, ఉపకార వేతనాల బకాయిలు విడుదల చేయాలని డిమండ్ చేశారు. జూనియర్ కళాశాల్లో మధ్యాహ్న భోజనం పథకం అమలు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ధర్నాలో ఎస్ఎఫ్ఐ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆయిల్‌పామ్ సాగు చేయాలి

ఆయిల్‌పామ్ సాగుపై అవగాహన కల్పిస్తున్న ఆర్టికల్చర్ ఆఫీసర్ సుజాత

చిన్నశంకరంపేట, అక్టోబర్ 29 : పామాయిల్ సాగుకు రైతులు ముందుకు రావాలని ఆర్టికల్చర్ అధికారి సుజాత సూచించారు. మంగళవారం మండల పరిధిలోని సూరారంలో భారతీయ ఆయిల్‌పామ్ పరిశోధన సంస్థ ఆయిల్‌పామ్ సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ చిలుక నాగరాజు, ఫీల్డ్ అసిస్టెంట్, రామకృష్ణారెడ్డి, రామాగౌడ్, రైతులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

పెద్దశంకరంపేట: తెలంగాణ నార్కోటిక్ బ్యూరో పోస్టర్‌ను ఎమ్మెల్యే సంజీవరెడ్డి

నిజాంపేట, అక్టోబర్ 29 : మండలంలోని చల్మెడ తిరుమలనాథ స్వామి ఆలయ ఆవరణలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రామాయంపేట పీఏసీఎస్ చైర్మన్ బాజ చంద్రం మంగళవారం ప్రారంభించారు. నాణ్యతా ప్రామాణాలు పాటిస్తూ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించాలని రైతులకు సూచించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నర్సింహారెడ్డి, మాజీ ఎంపీటీసీ బాల్‌రెడ్డి,మాజీ ఉప సర్పంచ్ రమేశ్, ఆలయ చైర్మన్ రాంరెడ్డి, మోహన్‌రెడ్డి, గౌరయ్య, నారాయణ, రాజయ్య, నాగరాజు, రమేశ్, యాదవరెడ్డి, సిబ్బంది శ్రీనివాస్, రైతులు ఉన్నారు.

పెద్దశంకరంపేటలో..

పెద్దశంకరంపేట, అక్టోబర్ 29 : ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని చీలపల్లి గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని రైతులు దళారులకు విక్రయించకుండా కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించాలన్నారు. అనంతరం ఆయా గ్రామాలకు చెందిన లబ్దిదారులకు సీఏఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు.

యాంటీ నార్కోటిక్ బ్యూరో పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

పెద్దశంకరంపేటట మండల పరిధిలోని చీలపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం తెలంగాణ నార్కోటిక్ బ్యూరో పోస్టర్‌ను ఖేడ్ ఎమ్మెల్యే మంగళవారం ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్రంలో డ్రగ్స్ అనే పదం లేకుండా చేయాలన్నదే ముఖ్య ఉద్దేశ్యమన్నారు.

'నేచురోపతి'కి అర్హత సాధించిన వెల్దుర్తి విద్యార్థిని

వెల్దుర్తి, అక్టోబర్ 29 : నేచురోపతి డాక్టర్ విద్యకు వెల్దుర్తి పట్టణానికి చెందిన కోదండ లక్ష్మీప్రసన్న అర్హత సాధించి ప్రభుత్వ కళాశాలలో సీటు సాధించింది. మెదక్ ఏఎంసీ మాజీ ఉపాధ్యక్షుడు కోదండ కృష్ణాగౌడ్ కుమార్తె అయిన లక్ష్మీప్రసన్న పదో తరగతి వరకు వెల్దుర్తి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసించి ఇంటర్‌ను ప్రైవేటు కళాశాలలో చదివింది. నీట్ ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో 12,459వ ర్యాంకు సాధించిన లక్ష్మీప్రసన్న నేచురోపతి డాక్టర్ విద్యకు ఎంపికైంది. దీంతో లక్ష్మీప్రసన్నను ఎంఈవో యాదగిరి, ఉపాధ్యాయులు, నాయకులు అభినందించారు.

ధాన్యం కొనుగోలు చేయాలని రైతుల నిరసన

కొనుగోలు కేంద్రంలో మొలకెత్తిన ధాన్యాన్ని చూపుతూ నిరసన వ్యక్తం చేస్తున్న రైతులు

చిన్నశంకరంపేట, అక్టోబర్ 29 : కొనుగోలు కేంద్రాల్లో వెంటనే ధాన్యం కొనుగోలును ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం చిన్నశంకరంపేట మండల జంగరాయి ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద రైతులు నిరసన వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తరలించి 20 రోజులు గడుస్తున్నా ప్రభుత్వం ఎందుకు ధాన్యం కొనుగోలు చేయడం లేదని ప్రశ్నించారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం మొలకెత్తుతుందని ఆరోపించారు. ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేయకపోవడం మూలంగా దళారులకు విక్రయించాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆరోపించారు. రైతు ప్రభుత్వం అని చెప్పుకుంటూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను నిలువునా మోసం చేస్తున్నదని ఆరోపించారు. కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి పది రోజులు గడుస్తున్నా ధాన్యాన్ని కొనుగోలు చేయడం లేదని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

ప్రారంభోత్సవాలు సరే.. కొనుగోళ్లు ఏవీ ?

ఆందోళనలో అన్నదాతలు

కొనుగోలు కేంద్రంలో పేరుకుపోయిన ధాన్యపు రాశులు

చిన్నశంకరంపేట, అక్టోబర్ 29 :ధాన్యం కొనుగోళ్ల జరగక అన్నదాతలు ఆందోళనకు గురవుతున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి పది రోజులు గడిచినా కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తూకం వేయకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించి ఎప్పుడు తూకం వేస్తారో అని కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు పడిగాపులు పడుతున్నారు. బీఆర్ఎస్ హయాంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్దకు రాగానే తూకం వేసేవారని ఇప్పుడు ఎందుకు వేయడం లేదని రైతులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికి కొనుగోలు కేంద్రాలకు రైస్‌మిల్లును కేటాయించకపోవడంతో తాము ధాన్యాన్ని తూకం వేయడం లేదని కొనుగోలు కేంద్రం నిర్వాహకులు చెబుతున్నారు. ఒక వేళ తూకం వేసిన ఆ ధాన్యాన్ని ఎక్కడ ఉంచాలో తెలియని గందరగోళ పరిస్థితి ఏర్పడింది. చిన్నశంకరంపేట మండలంలో సహకార సంఘాల ఆధ్వర్యంలో 20 ఐకేపీ ఆధ్వర్యంలో 5 మండలాలలో మొత్తం 25 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి వాటిని ప్రారంభించారు. కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి 10 రోజులు గడుస్తున్నా కొనుగోలు జరగడం లేదు. రోజుల తరబడి కొనుగోలు కేంద్రాల వద్ద తూకం కోసం పడిగాపులు పడుతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ధాన్యాన్ని తెచ్చి పది రోజులైంది..

ధాన్యాన్ని కొనుగోలు కేంద్రం వద్దకు తెచ్చి పది రోజులు అవుతుంది. ఇప్పటికీ కొనుగోలు చేయడం లేదు. కొనుగోలు కేంద్రం వద్ద నిరీక్షించవలసిన దుస్థితి నెలకొంది. గతంలో ధాన్యం కొనుగోలు కేంద్రం వద్దకు రాగానే తూకం వేసేవారు.

-చాకలి సిద్ధిరాములు,రైతు

కొనుగోలు కేంద్రం వద్దనే ఉంటున్నా..

ధాన్యాన్ని ఎప్పుడు తూకం వేస్తారో తెలియని పరిస్థితి నెలకొంది. దినాం.. కొనుగోలు కేంద్రం వద్దనే నిరీక్షించాల్సిన పరిస్థితి ఏర్పడింది.. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో వెంటనే కొనుగోలు చేసేవారు. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు.

-మధు,రైతు

పేకాట ఆడితే కఠిన చర్యలు

రేగోడ్, అక్టోబర్ 29 : ఎంతటివారైనా పేకాట ఆడితే చర్యలు తప్పవని ఎస్సై పోచయ్య మంగళవారం తెలిపారు. ఎస్సై మాట్లాడుతూ మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో పేకాట ఆడితే పోలీసు వారికి సమాచారం అందివ్వాలన్నారు. పోలీసులకు తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంటాయని వెల్లడించారు. పేకాట ఆడి డబ్బులు పోగొట్టుకొని ఇబ్బందులు పడొద్దని ఈ సందర్భంగా ఎస్సై హెచ్చరించారు.

భూ తగాదాలతో ఇరు వర్గాలపై కేసు

నిజాంపేట,అక్టోబర్ 29 : భూ తగాదాలతో ఇరు వర్గాలు దాడి చేసుకున్న సంఘటన మంగళవారం నిజాంపేటలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన బత్తుల శ్రీరాములు,అర్జున్, వెంకటేశం భూతగాదాలను మనస్సులో పెట్టుకొని సోమవారం రాత్రి ఒకరినొకరు కట్టెలతో దాడి చేసుకున్నారు. ఈ ఘటనలో శ్రీరాములు,అర్జున్,వెంకటేశంలకు గాయాలయ్యాయి. లక్ష్మీప్రసన్న, వెంకటేశం ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇరువర్గాలపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు.

యువ కవికి సన్మానం

నర్సాపూర్, అక్టోబర్ 29 : నర్సాపూర్ పట్టణానికి చెందిన యువ కవి శ్రీకృష్ణ గ్రిల్లర్‌ను మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్ మంగళవారం సత్కరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్ మాట్లాడుతూ శ్రీకృష్ణ గ్రిల్లర్ నాన్నపై రాసిన పాట సోషల్ మీడియాలో అద్భుతంగా విజయం సాధించిందన్నారు. కౌన్సిలర్లు రాంచందర్, యాదగిరి, నాయకులు నగేశ్, గణేశ్‌గౌడ్, రామకృష్ణ, మల్లేశం, వెంకటేశ్, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

తపస్ జిల్లా మహిళా కార్యదర్శిగా సంతోష

నర్సాపూర్, అక్టోబర్ 29 : తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) మెదక్ జిల్లా మహిళా కార్యదర్శిగా నర్సాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన బాన్సువాడ సంతోష ఎన్నికైనట్లు మెదక్ జిల్లా మహిళా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు స్వరూప